# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **దీ.21-07-2023 శుక్రవారం** సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 19-07-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎజెండా</u>

1/51- **దీ.**19**-0**6**-2023** సోమవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/52- విజయవాడ నగర పాలక సంస్థలో 2023-24 సంవత్సరమునకు అవెన్యూ ప్లాంటేషన్ ప్రోగ్రామ్ చేపట్టుటకు ADH, VMC వారు e-office No.35326 ద్వారా ట్రీ గార్డ్స్, స్టాకింగ్ స్టిక్స్, ఎరువులు మొదలగునవి కావలసి వున్నవని కోరియున్నారు.

పైన తెలిపిన అవెన్యూ ప్లాంటేషన్ ప్రోగ్రామ్ కొరకు ADH, VMC వారు ట్రీ గార్డ్స్, స్టాకింగ్ స్టిక్స్, ఎరువులకు వివిధ గుత్తేదారుల దగ్గర నుండి తీసుకున్న lowest quotations ప్రకారము అంచనాలను తయారు చేసి ఈ క్రింద విధముగా స్థాయి సంఘము వారి ముందు వుంచడమైనది.

| *Sl. No.* | *Name of the work* | *Estimate Amount Rs. in Lakhs* |
|---|---|---|
| 1 | Supply of Tree Guards, Stacking Sticks and Plantation Materials for Avenue Plantation for the year 2023-24 in VMC area | 25.10 |

కావున, పైన తెలిపిన పనిని చేయుటకు గల అంచనా మొత్తము రూ.25.10 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి వినియోగించుటకు ప్రతిపాదన పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము ముందు ఉంచడమైనది.
(Rc.E3-PD3 (Parks)-109983/2023)

3/53- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో ఉన్న 54వ డివిజన్ నందు గల వించిపేట లోని ఇఫ్ఫెన్ స్ట్రీట్ కు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఖాదర్ సెంటర్ వరకు సి.సి రోడ్డు వేయుటకు స్థానిక కార్పొరేటర్ గారు కోరియున్నారు.

కావున కార్పొరేటర్ గారు కోరిన ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2022-23 రేట్ల ప్రకారము రూ.43.78లక్షలు వచ్చియున్నది.

| *Sl.No.* | *Name of the work* | *Estimate Amount Rs. in Lakhs* |
|---|---|---|
| 1 | 54వ డివిజన్ నందు గల ఇఫ్ఫెన్ స్ట్రీట్ కు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఖాదర్ సెంటర్ వరకు సి.సి రోడ్డు వేయుటకు | 43.78 |
| | మొత్తము | 43.78 |

సదరు ఖర్చును అనగా రూ.43.78 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ 2023-24 సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E6-111704/2023)

4/54- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి / వితంతువు / సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A తేది.15.3.97 ప్రకారం ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A తేది.15.3.97 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి / వితంతువు / సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గేజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి ఆస్థి పన్నును చెల్లించుట నుండి మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ ఆధీనము: గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను:

(బి) ఒక భవనము/స్థలం మాత్రమే: మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే గృహము / ఆస్థి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-3 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటి పన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములకు సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దె దారులకు ఇచ్చి యుండలేదు.

| S.No. | Ward No. | Asst.No. | Name of Assessee | Half Year Tax Rs. |
|---|---|---|---|---|
| 1 | 12 | 1073255310 | కె.విశ్వ నాథ రెడ్డి | 2413 |
| 2 | 2A | 1073144387 | కె.శ్రీనివాస్ | 1815 |
| 3 | 20 | 1073252923 | యం.బ్రహ్మ రెడ్డి | 5003 |
| 4 | 12 | 1073255149 | బి.శ్రీకాంత్ రెడ్డి | 2413 |
| 5 | 2A | 1073200358 | పి.రాజ శేఖర్ రెడ్డి | 940 |
| 6 | 11 | 1073242821 | యం.వెంకటేశ్వరరావు | 889 |
| 7 | 8 | 1073136292 | యం. దుర్గ ప్రసాద్ | 1109 |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గేజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5 (ii) ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి / వితంతువు / సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘం వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.A12-118283/2020)

5/55- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్ – 2, పరిధి లో గల గిరిపురం ఏరియా వార్డు నెం.18 నందు డోర్ నెంబర్ 35-10-50 గల భవనమునకు శ్రీమతి కె.లక్ష్మి గారి పేరున అసెస్మెంటు నెంబర్ 1073092651 కి ది.01-04-2013 నుండి ఆస్తి పన్ను సదరు భవనములో గల మూడు అంతస్తులకు కలిపి రూ.**1,128/- గా పన్ను** విధించడమైనది.

సదరు ఆస్తి రిజిస్ట్రేషను కాబడి యుండలేదు. సదరు ఏరియా లో పట్టాలు పొందే క్రమములో సదరు భవనములు లో గల మూడు అంతస్తులలో మూడు కుటుంబాలు విడివిడిగా నివాసము ఉంటున్నందున ఆ భవనములోని మొదటి అంతస్తు కు శ్రీమతి దేవదాసు కమల కుమారి, W/o. జోయాల్ పేరున ది.01-04-2017 అసెస్మెంటు నెంబర్. 1073209839 కు ఆస్తి పన్ను రూ.385/- విధించటమైనది. అలాగే రెండవ అంతస్తు కు శ్రీమతి దాసి పరం జ్యోతి, W/o. హరి కృష్ణ పేరున ది.01-04-2017

అసెస్మెంటు నెంబర్ 1073209840 కు ఆస్తి పన్ను రూ.416/- విధించటమైనది. ఆ సందర్భములో అసలు అసెస్మెంట్ నెంబర్ 1073092651 లో నమోదు అయి ఉన్న మూడు అంతస్తులకు విధించబడిన ఆస్తి పన్నును విడదీసి నేల అంతస్తుకు (గ్రౌండ్ ఫ్లోర్) విడిగా విధించియుండలేదు. ప్రస్తుతము సదరు ఆస్తికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము – రెవెన్యూ శాఖ వారు పట్టా నెం. RKR100867065, తేది.06-11-2019 న లబ్ధి దారుడైన శ్రీ కర్రి కిశోర్ బాబు పేరు మీద పట్టా జారీ చేసి యున్నారు.

ప్రస్తుతము అర్జీ దారుడైన శ్రీ కర్రి కిశోర్ బాబు గారు సదరు ఆస్తికి ది.01.04.2017 నుంచి 31.03.2024 వరకు ఇంటి పన్ను మొత్తము రూ.28,891/- బాకీ ఉన్నదని సదరు ఇంటిపన్ను మూడు అంతస్తులకు కలిపి విధించబడినదనియూ కానీ సదరు బిల్డింగ్ లోని మొదటి మరియు రెండవ అంతస్తులకు వేరు వేరుగా ది.01.04.2017 నుంచి అసెస్మెంట్ నెంబర్ల 1073209839, 1073209840 ద్వారా ఇదివరకే పన్ను విధించియున్నందున మరియు వారు ఎప్పటికప్పుడు పన్నులు చెల్లించినందున ఒరిజినల్ అసెస్మెంట్ నెంబర్ 1073092651 లో విధించబడిన మూడు అంతస్తులకు సంబంధించిన పన్నును ది. 01.04.2017 నుంచి గ్రౌండ్ ఫ్లోర్ నకు మాత్రమే పన్నును సరిచేయవలసినదిగా కోరియున్నారు.

కావున ఒరిజినల్ అసెస్మెంట్ నెంబర్ 1073092651 కు మూడు అంతస్తులకు విధించబడిన పన్నును పరిశీలించగా ది.01.04.2017 నుంచి శ్రీమతి దేవదాసు కమల కుమారి W/o. జోయాల్ పేరున మొదటి అంతస్తునకు ది.01-04-2017 నుండి అసెస్మెంటు నెంబర్ 1073209839 తో ఆస్తి పన్ను రూ.385/- విధించటమైనది. అలాగే రెండవ అంతస్తుకు శ్రీమతి దాసి పరం జ్యోతి W/o. హరి కృష్ణ పేరున ది.01-04-2017 నుండి అసెస్మెంటు నెంబర్.1073209840 తో ఆస్తి పన్ను రూ.416/- విధించటమైనది. అందువలన ERP Module నందు గ్రౌండ్ ఫ్లోర్ నకు మాత్రమే పన్ను వచ్చునట్లుగా సరిచేయుటకున్ను మరియు మొత్తము పన్ను బకాయి రూ.28,891/-లు ఉండగా సదరు రెండు అంతస్తులకు సంబంధించి అదనముగా వున్న పన్ను బకాయి రూ.16,793/- లను మొత్తము డిమాండ్ నందు సరిచేయుటకు గాను స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఈ ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.No.A9-108649/2023)

6/56- కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము మరియు 4 చుట్టు ప్రక్కల పార్కింగ్ ప్రదేశములను లీజుకు కేటాయించు నిమిత్తము అప్ సెట్ వాల్యూ రూ.92,36,703/-లుగా నిర్ణయించి 3 సార్లు టెండరు నోటిఫికేషను ఇచ్చినప్పటికీ, టెండరుదారులు ఎవరూ పాల్గొనకపోవుట వలన సదరు విషయమును టెండరు కమిటీ వారి ముందుంచడమైనది. ది.16-06-2023న టెండరు కమిటీ సమావేశమై ఈ దిగువ తెలిపిన సిఫార్సులను సూచించినారు.

1) గత టెండరు నోటిఫికేషను నందు నిర్ణయించబడిన అప్సెట్ విలువను 15% తగ్గించుటకు.

2) గత మూడు బిడ్డింగ్‌లలో టెండర్-కమ్-ఓపెన్ వేలంలో బిడ్డర్లు ఎవరూ పాల్గొనలేదు కాబట్టి, ఎక్కువ మంది బిడ్డర్లను ఆకర్షించడానికి కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము మరియు 4 చుట్టు ప్రక్కల పార్కింగ్ ప్రదేశములను విభజించే అవకాశాలను పరిశీలించుట

3) పై తెలిపిన సిఫార్సులకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తీసుకొనవలెను.

కావున టెండరు కమిటీ వారు సూచించిన సిఫార్సులను పరిగణనలోనికి తీసుకొని, కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము మరియు 4 చుట్టు ప్రక్కల పార్కింగ్ ప్రదేశములను రెండు భాగములుగా విభజించి వాటి యొక్క అప్ సెట్ వాల్యూలను 15% తగ్గించి ఈ క్రింది విధముగా నిర్ణయించడమైనది.

| వ నెం. | పార్కింగ్ ప్రదేశము | పార్కింగ్ విస్తీర్ణము చ.అ.ల.లో. | లీజు ఆప్ సెట్ వాల్యూ ఒక సంవత్సర కాలమునకు నిర్ణయించిన మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము<br>గద్ద బొమ్మ పార్కింగ్ ప్రదేశము<br>వస్త్రలత వెనుక క్యాంటీన్ రోడ్ పార్కింగ్ ప్రదేశము | 40,922 | 39,26,000/- |
| 2 | గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము<br>స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశము | 6,835 | 39,26,000/- |

పై తెలిపిన విధముగా రెండు పార్కింగ్ ప్రదేశములకు ది.01-07-2023న ప్రచురించిన టెండరు నోటిఫికేషన్ ననుసరించి, ది.15-07-2023న నిర్వహించిన టెండర్-కం-బహిరంగ వేలము నందు పాల్గొనిన టెండరుదారుల వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

1. కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్, గద్ద బొమ్మ మరియు వస్త్రలత వెనుక క్యాంటీన్ రోడ్ పార్కింగ్ ప్రదేశములు:

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస అప్ సెట్ విలువ రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | యస్.కె. బాజీమీరా వలీ | 39,26,000/- | **56,60,000/-** | 44,01,000/- | 9,81,500/- | బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన టెండరుదారుడు |
| 2 | పి. చందు | 39,26,000/- | 56,50,000/- | 49,99,999/- | 9,81,500/- | |
| 3 | యం. దేవీప్రసాద్ | 39,26,000/- | 55,40,000/- | 43,29,009/- | 10,00,000/- | |
| 4 | యం. శ్రీనివాస్ | 39,26,000/- | 47,70,000/- | 40,30,000/- | 9,82,000/- | |

<u>2. గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశములు:</u>

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస అప్ సెట్ విలువ రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | యం.దేవీప్రసాద్ | 39,26,000/- | **<u>45,80,000/-</u>** | 45,00,009/- | 10,00,000/- | బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన టెండరుదారుడు |
| 2 | పి.రాఘవేంద్రరావు | 39,26,000/- | 45,70,000/- | 41,04,000/- | 9,81,500/- | |
| 3 | పి.చందు | 39,26,000/- | 40,70,000/- | 41,00,000/- | 9,82,000/- | |

కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్, గద్దబొమ్మ మరియు వస్త్రలత వెనుక క్యాంటీన్ రోడ్ పార్కింగ్ ప్రదేశములకు నిర్వహించిన టెండరు-కం-బహిరంగ వేలము నందు శ్రీ యస్.కె.బాజీ మీరావలీ గారు బహిరంగ వేలము నందు రూ.56,60,000/-లు హెచ్చు మొత్తము ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.17,34,000/-లు అదనముగా ఉన్నది.

గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశములకు నిర్వహించిన టెండరు-కం-బహిరంగ వేలము నందు శ్రీ యం.దేవిప్రసాద్ గారు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము రూ.45,80,000/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.6,54,000/-లు అదనముగా ఉన్నది.

కావున, ది.30-06-2023న ఇచ్చిన టెండరు నోటిఫికేషన్ ను ఇచ్చుచూ ఆఫీసు వారి తీసుకొనిన చర్యలను ర్యాటిఫికేషన్ నిమిత్తము మరియు ది.15-07-2023న నిర్వహించిన టెండరు-కం-బహిరంగ వేలము నందు కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్, గద్దబొమ్మ మరియు వస్త్రలత వెనుక క్యాంటీన్ రోడ్ పార్కింగ్ ప్రదేశములకు హెచ్చు టెండరుదారుడైన శ్రీ యస్.కె. బాజీ మీరావలీ గారికి సంవత్సరపు లీజు మొత్తము రూ.56,60,000/-లుగా, సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై మరియు మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.14,15,000/-లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి శ్రీ యస్.కె.బాజీ మీరావలీ గారికి కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్, గద్దబొమ్మ మరియు వస్త్రలత వెనుక క్యాంటీన్ రోడ్ పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చుటకుగాను, మరియు గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశములకు హెచ్చు టెండరుదారుడైన శ్రీ యం.దేవి ప్రసాద్ గారికి సంవత్సరపు లీజు మొత్తము రూ.45,80,000/-లుగా, సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై మరియు మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.11,45,000-/లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి శ్రీ యం.దేవి ప్రసాద్ గారికి గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-109914/2021 -- E.No.37777)

7/57- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము G.O.Rt.No.465, Dt.06-07-2022 నందు స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు వారు రాష్ట్ర సచివాలయము నందు గల పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ గౌరవ మంత్రి గారి పేషికి మరమ్మత్తులు చేయుచున్నందున. విజయవాడ నగర పాలక సంస్థకు చెందిన బృందావన్ కాలనీ నందలి చీఫ్ ఇంజినీర్ క్వార్టర్ ను కేటాయించుచూ, సదరు క్వార్టర్ ను ప్రభుత్వ నియమ నిబంధనల ననుసరించి కేటాయించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు.

అందుపై ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి, Hon'ble Minister of MA & UD Department వారికి రాష్ట్ర సచివాలయము నందు గల పేషికి మరమ్మత్తులు పూర్తి అగువరకు బృందావన్ కాలనీ నందలి చీఫ్ ఇంజినీర్ క్వార్టరును తాత్కాలికముగా ప్రభుత్వము వారు G.O.Ms.No.37, Finance (FMU-TR&B) Department, Dt.07-03-2016 నందు నిర్దేశించిన ప్రకారము 1,880 చ.అ.లకు నెలసరి అద్దె రూ.28,200/-లుగా (రూ.15/-లు X 1,880 చదరపు అడుగులు) జులై-2022 నుండి అద్దె చెల్లించు పద్ధతి పై కేటాయించుచూ ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫికేషన్ నిమిత్తము స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N5-121530/2021– E.No.12271)

8/58- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రెడ్ సర్కిల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి 3 షాపులను లీజుకు కేటాయించుటకు ది.10-06-2023న సూర్య దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.27-06-2023న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా షాపు నెం.1 , 2 మరియు 3 లకు రెండు చొప్పున టెండర్లు దాఖలు అయినవి . షాపుల వారీగా ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| **వ నెం.** | **షాపు నెం.** | **టెండరు దారుని పేరు (సర్వశ్రీ)** | **ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ.** | **సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ.** | **బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ.** | **చెల్లించిన EMD రూ.** | **నెలసరి అద్దె రూ.** |
|---|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** |
| 1 | 1 | మంద సుజాత | 72,000/- | 72,500/- | **1,00,000/-** | 18,000/- | 2,000/- |
| 2 | | సగ్గుర్తి మణి | 72,000/- | 73,500/- | 99,000/- | 18,000/- | 2,000/- |
| 3 | 2 | కుక్కల సారిక | 72,000/- | 75,000/- | **77,000/-** | 18,000/- | 2,000/- |
| 4 | | పాతూరి రవి | 72,000/- | 73,000/- | 76,000/- | 18,000/- | 2,000/- |
| 5 | 3 | ముండ్లపాటి నస్వంత్ కుమార్ | 72,000/- | 76,000/- | **76,000/-** | 18,000/- | 2,000/- |
| 6 | | కొమ్ము చంటి బాబు | 72,000/- | 74,000/- | 75,000/- | 18,000/- | 2,000/- |

బహిరంగ వేలము నందు షాపు నెం.1నకు శ్రీమతి మంద సుజాత గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మొత్తము కంటే అధికముగా రూ.28,000/-లు, షాపు నెం.2నకు శ్రీమతి కుక్కల సారిక గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ కంటే అధికముగా రూ.5,000/-లు మరియు షాపు నెం.3నకు శ్రీ యం.నస్వంత్ కుమార్ గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మొత్తము కంటే అధికముగా రూ.4,000/-లు కోట్ చేసియున్నారు.

పై పట్టికలో చూపబడిన షాపులకు బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారులు మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మరియు మొత్తము గుడ్ విల్ పై GST @ 18% మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్ గాను, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.15,000/-ల చొప్పున వసూలు చేసిన

తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి, Column No.8లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-141035/2016 -- E.No.38787)

9/59- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మహంతి ఫిష్ మార్కెట్ నందలి 10 ప్లాట్ ఫారములను లీజుకు కేటాయించుటకు ది.10-06-2023న సూర్య దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.27-06-2023న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా, 9 సింగిల్ టెండర్లు దాఖలు అయినవి. ప్లాట్ ఫారముల వారీగా ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. |
|---|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** |
| 1 | PF83 (1) | Vennela Hari Krishna, S/o V.Vijaya Kumar | 1,13,724/- | 1,13,924/- | **1,14,924/-** | 28,450/- | **3,159/-** |
| 2 | PF84 (2) | Polasu Lokesh Kumar, S/o P.Suresh | 1,13,724/- | 1,13,924/- | **1,14,924/-** | 28,450/- | **3,159/-** |
| 3 | PF85 (3) | Alla Venkata Raju, S/o A.Narasimham | 1,13,724/- | 1,15,248/- | **1,18,748/-** | 28,450/- | **3,159/-** |
| 4 | PF86 (4) | Yerriboyina Kanaka Rao, S/o S.Venkateswara Rao | 1,13,724/- | 1,13,924/- | **1,14,924/-** | 28,450/- | **3,159/-** |
| 5 | PF87 (6) | Shaik Peer Saheb, S/o Shaik Khasim Saheb | 96,948/- | 97,100/- | **98,600/-** | 24,240/- | **2,693/-** |
| 6 | PF88 (7) | Savalavarapu Ravi Kumar, S/o S.Sriramulu | 96,948/- | 97,240/- | **98,340/-** | 24,240/- | **2,693/-** |
| 7 | PF90 (9) | Harimanikyam Anjaneyulu, S/o H.Sankara Rao | 96,948/- | 97,150/- | **98,250/-** | 24,240/- | **2,693/-** |
| 8 | PF91 (10) | Piriya Bhagavannarayana, S/o P.Das | 96,948/- | 97,100/- | **98,300/-** | 24,240/- | **2,693/-** |
| 9 | PF92 (11) | Piriya Anil Kumar, S/o P.Das | 96,948/- | 97,200/- | **98,500/-** | 24,240/- | **2,693/-** |

పై పట్టికలో చూపబడిన షాపులకు బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన సింగిల్ టెండరుదారులు మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మరియు మొత్తము గుడ్ విల్ పై GST @ 18% మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్ గాను, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.15,000/-ల చొప్పున వసూలు చేసిన తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి Column No.8 లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-13605/1991 – E.No.6495)

10/60- విజయవాడ నగర పాలక సంస్థ నందు 2017-18 SDF వర్కులకు సంబంధించి 12వ డివిజన్ లోని ధనేకుల మేలిమి గారి రోడ్డు పనులు 2018 లోనే పూర్తి అయినవి. ఫస్ట్ మరియు ఫైనల్ బిల్ PAO ఆఫీసు కి పేమెంట్ కొరకు CFMS చేసి పంపినాము. కానీ SDF గ్రాంట్ కి సంబంధించిన బడ్జెట్ లేనందున, CFMS portal నందు సదరు బిల్లు చెల్లించలేదు. పని పూర్తి అయినందువలన SDF గ్రాంట్ పెండింగ్ బిల్లులను విజయవాడ నగర పాలక సంస్థ యొక్క సాధారణ నిధుల నుండి చెల్లించుటకు స్టాండింగ్ కమిటీ ముందు వుంచడమైనది.

| *Sl.No.* | *Name of the work* | *Estimate Amount Rs. in Lakhs* |
|---|---|---|
| 1 | Providing CC road to Dhanekula Melimi gari road end bit in 10th division (SDF Grant). | 1.98 |

కావున పై తెలిపిన పనికి సంబంధించిన ఫస్ట్ అండ్ ఫైనల్ బిల్ Rs.1,92,035/- సాధారణ నిధుల నుండి ఇచ్చుటకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కొరకు వుంచడమైనది.
(Rc.EE-3/106798/2018)

11/61- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 23 వ డివిజన్ నందు, సూర్యారావు పేట లోని దాసరి వారి వీధి రోడ్డు పూర్తిగా పాడై వాహనములు తిరుగుటకు ఇబ్బందికరముగా ఉండుటవలన స్థానిక ప్రజల ఫిర్యాదు పై రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మరియు విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోనవలసినదిగా కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2023-24 SSR ను అనుసరించి రూ.26.87 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| *S. No.* | *Name of Work* | *Estimate Amount (Rs. in Lakhs)* |
|---|---|---|
| 1 | Providing BT Road at Dasari Vari Street from Kaleswara rao street to Narasimha Naidu street in 23rd Division. | 26.87 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటి వారని కోరడమైనది.
(Rc.No.E11-112254/2023)

12/62- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం – 30వ డివిజన్ దావు బుచ్చయ్య కాలనీ ఏరియా నందు సీవరేజ్ పైపు లైనులు, నీటి సరఫరా పైపులైనులను త్రవ్వుట వలన రోడ్లు పాడై కాలనీ వాసులు రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులకు గురి అగుచ్చున్నందున గౌరవ సెంట్రల్ యం.యల్.ఏ గారు, 30 వ డివిజన్ కార్పొరేటర్ గారు మరియు కమీషనర్ గారు డివిజన్ నందు పర్యటించి, అచ్చట గల ఇబ్బందుల దృష్ట్యా రోడ్లను అభివృద్ధి చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా చేసిన ఆదేశముల మేరకు ఈ క్రింది పనికి గాను 2023-24 SSR ను అనుసరించి రూ.49.81 లక్షలకు అంచనా వేయడమైనది.

| *S. No* | *Name of Work* | *Estimate Amount (Rs. in Lakhs)* |
|---|---|---|
| 1. | Providing BT Surface with Hot Mix Process to Davu Butchaiah Colony roads No. 2,3,4,5,6 & 7th in 30th division. | 49.81 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-112203/2023)

13/63- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 59వ డివిజన్ నందలి అజిత్ సింగ్ నగర్ ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు (రైతు బజార్ రోడ్డు) పెరిగిన ట్రాఫిక్ నిమిత్తం మరియు భారీ వర్షముల వలన రోడ్డు పాడైనందున, సదరు ఈ రోడ్డు నందు ప్రయాణించు ప్రజలు బాగా ఇబ్బందులకు గురి అగుచున్నారు మరియు సదరు రోడ్డు నందు గల మార్జినులు ఆక్రమణలకు గురి అగుచున్నవి.

సదరు రోడ్డు సర్ఫేసు అభివృద్ధి చేసి రోడ్డు మార్జిన్లు సంరక్షించుటకు తగుచర్యల కొరకు గౌ॥ శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు, వైస్ చైర్మన్ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు & విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు మరియు శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59 వ డివిజన్ కార్పోరేటర్ గారు కోరియున్నారు.

కావున ఈ రోడ్డు ను కొంత భాగము తారు రోడ్డు, కొంత భాగము పేవరు బ్లాకులతో వెడల్పు చేసి రోడ్డు అభివృద్ధి చేయుటకు రూ.48.80 లక్షల అంచనా ఖర్చుతో ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| *S. No.* | *Name of Work* | *Estimate Amount (Rs. in Lakhs)* |
|---|---|---|
| 1. | Widening and Improvement of BT with hot mix process to Fly over Service Road (Raithu Bazar Road) in Ajith Singhnagar, 59th Division. | 48.80 |

కావున పైన తెలిపిన పనికి అగు వ్యయమును వి.యం.సి సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు చేయుటకు స్థాయి సంఘం వారి ఆమోదము కోరడమైనది.
(Rc.No.E11-107759/2023)

14/64- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో మధురానగర్ రైల్వే ట్రాక్ వద్ద RUB ఉత్తరం వైపు రిటైనింగ్ వాల్ నిర్మాణము వలన అచ్చట గల UGD Trunk line మధురానగర్ పార్క్ రోడ్డు నుండి పసుపుతోట 2వ రోడ్డు ద్వారా మలచవలసి ఉన్నందున, సదరు పనికి 2023-24 SSR ను అనుసరించి రూ.45.25 లక్షలు అంచనా ఖర్చు తయారు చేయటమైనది.

| *S. No.* | *Name of Work* | *Estimate Amount (Rs. in Lakhs)* |
|---|---|---|
| 1 | Providing UGD Trunk main for realignment of UGD pipeline from RUB through Pasuputhota park road to 2nd line in 31st division. | 45.25 |

పై తెలిపిన పని అత్యవసరము కావున, సదరు పని చేపట్టుటకు గాను అంచనా ఖర్చు రూ.45.25లక్షలు సాధారణ నిధులు నుండి మంజూరు కోరుచు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కోరడమైనది.
(Rc.No.E11-112474/2023)

15/65- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మధురానగర్ RUB నకు ఉత్తరం వైపు అప్రోచ్ నిర్మాణము కొరకు అచ్చట గల UGD Trunk line పసుపుతోట మెయిన్ రోడ్డు ద్వారా మలచవలసి ఉన్నందున సదరు పనికి 2023-24 SSRను అనుసరించి రూ.48.02 లక్షలు అంచనా ఖర్చు తయారు చేయటమైనది.

| *S. No.* | *Name of Work* | *Estimate Amount (Rs. in Lakhs)* |
|---|---|---|
| 1 | Realignment of UGD Trunk line in Pasuputhota Main road in madhuranagar 31st division. | 48.02 |

పై తెలిపిన పని అత్యవసరము కావున, సదరు పనిని చేపట్టుటకు గాను అంచనా ఖర్చు రూ.48.02 లక్షలు సాధారణ నిధులు నుండి మంజూరు కోరుచు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కోరడమైనది.
(Rc.No.E11- 112475/2023)

16/66- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో మధురానగర్ మెయిన్ రోడ్డు వద్ద గల UGD Trunk line, RUB తూర్పు వైపు అప్రోచ్ నిర్మాణము వలన మధురానగర్ రైల్వే సొసైటీ కాలనీ రోడ్ నెం.01 ద్వారా మలచవలసి ఉన్నందున, సదరు పనికి 2023-24 SSRను అనుసరించి రూ.49.04 లక్షలు అంచనా ఖర్చు తయారు చేయటమైనది.

| *S. No* | *Name of Work* | *Estimate Amount (Rs. in Lakhs)* |
|---|---|---|
| 1 | Providing UGD Trunk main in Railway society colony road no-1 for diversion of UGD in 29th division. | 49.04 |

పై తెలిపిన పని అత్యవసరము కావున, పని చేపట్టుట గాను అంచనా ఖర్చు రూ.49.04 లక్షలు సాధారణ నిధులు నుండి మంజూరు కోరుచు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కోరడమైనది.
(Rc.No.E11- 112476/2023)

17/67- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో మధురానగర్ RUB తూర్పు వైపు రిటైనింగ్ వాల్ నిర్మాణము వలన UGD trunk line అన్నాజీరావు రోడ్ నుండి రాగం మస్తాన్ రోడ్ మధురనగర్ ద్వారా మలచవలసి ఉన్నందున, సదరు పనికి 2023-24 SSRను అనుసరించి రూ.35.25 లక్షలు అంచనా ఖర్చు తయారు చేయటమైనది.

| *S. No.* | *Name of Work* | *Estimate Amount (Rs. in Lakhs)* |
|---|---|---|
| 1 | Realignment of UGD trunk main from Annaji Rao road to existing line at Ragam Mastan road, Madhuranagar 29th division. | **35.25** |

పై తెలిపిన పని అత్యవసరము. కావున, పని చేపట్టుట గాను అంచనా ఖర్చు రూ.**35.25 లక్షలు** సాధారణ నిధులు నుండి మంజూరు కోరుచుస్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కోరడమైనది.
(Rc.No.E11-112477/2023)

18/68- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్కులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు మరియు U.O. Note. Rc.E.O.A.No.22/2018, Dt.07.06.2023 ద్వారా నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొందిన తేది.01.06.2023 నుండి 30-06-2023 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 60 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది తేది.01.06.2023 నుండి 30-06-2023 వరకు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 60 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.
(Rc.E11-112359/2023)

19/69- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్టుమెంటు వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.08.05.2023 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ ప్రాజెక్ట్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.02.2021 నుండి 31-05-2023 వరకు రూ.5,00,000/-లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 54 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ ప్రాజెక్ట్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు Dt.01.02.2021 నుండి 31-05-2023 వరకు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 54 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.
(ఆర్.సి.E3-112238/2023)

20/70- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలో వున్న వర్క్స్ 3 వ డివిజన్ లో గణేశ్ నగర్ కాలనీ లో వున్న అంతర్గత రోడ్లు 8, 8A , 11 మట్టి రోడ్లు వలన వర్షా కాలములో నీరు నిల్వ వుండి ఆ రోడ్ల లో నివసించే ప్రజలకు అసౌకర్యముగా వున్నది.

ఇందు నిమిత్తం 3 వ డివిజను కార్పొరేటరు గణేశ్ నగర్ కాలనీ లో వున్న 8,8A ,11 అంతర్గత రోడ్ల కు బి.టి రోడ్లు వేయవలసిందిగా కమిషనరు గారిని, మేయరు గారిని తూర్పు నియోజక వర్గమునకు సంబంధించి జరిగిన మీటింగ్ లో కోరియున్నారు.

కావున ప్రజల అవశ్యకత దృష్ట్యా మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పైన తెలిపిన రోడ్లను పరిశీలించి బి.టి రోడ్లు వేయుటకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| *S. No.* | *Name of Work* | *Est Amt. in Rupees* |
|---|---|---|
| 1 | Providing B T Road with hot mix process to internal roads 8, 8A,11 at Ganesh nagar colony in 3rd Division. | 39,50,000.00 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ.39,50,000/- లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కోరుచూ వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.
(Rc.EE3- 112597 /2023)

21/71- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-I పరిధిలో 46వ డివిజన్ నందు కె. యల్ రావు పార్క్ నందు గల ఇన్ డోర్ బాడ్మింటన్ కోర్ట్ నకు వుడెన్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయుటకు గౌరవ శాసన సభ్యులు, గౌరవ మేయర్ గారు మరియు మున్సిపల్ కమిషనర్ గారు ఆదేశించియున్నారు.

పైన పేర్కొనబడిన ఆదేశాల ప్రకారం ఇన్ డోర్ బాడ్మింటన్ కోర్ట్ వుడెన్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయుటకు తయారు చేయబడిన ప్రతిపాదనను రూ.31.35 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing Wooden Flooring to Indoor Badminton Court at Dr. K.L Rao Park in Circle – I Area | 31.35 |

పైన పేర్కొనబడిన అంచనా విలువ రూ.31.35 లక్షలు సాదారణ నిధులు నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
[Rc.EE-PD-III (Parks)-112237/2023]

22/72- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-06-2023 నుండి ది.30-06-2023వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయి సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయి సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయి సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి కేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**ది.21-07-2023వ తేదీ శుక్రవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

23/73- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధి లో వున్న 5వ డివిజన్ లో సున్నపు బట్టీలు ఏరియాలో సచివాలయం 18 వెనుక ప్రక్కన నగర పాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలము వున్నది మరియు సున్నపు బట్టీల కొండ ప్రాంతంలో ఏ విధమైన కమ్యూనిటీ హాల్ లేదు.

పైన తెలిపిన ఏరియాలో ఎక్కువగా పేద ప్రజలు వుండుట వలన 5వ డివిజన్ కార్పొరేటరు గారు పైన తెలిపిన నగర పాలక సంస్థ కు చెందిన సున్నపు బట్టీల ఏరియాలో సచివాలయం నెం.18 వెనుక ప్రక్క వున్న ఖాళీ స్థలములో కమ్యూనిటీ హాలు ను నిర్మించవలసిందిగా కౌన్సిల్ లో ప్రతిపాదించడమైనది. మరియు కౌన్సిల్ C.R.No.319, Dt.31.10.2022న ప్రతిపాదన ఆమోదించడమైనది.

కావున సున్నపు బట్టీల ఏరియాలో సచివాలయం నెం.18 వెనుక ప్రక్క వున్న విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలములో కమ్యూనిటీ హాలు నిర్మించుటకు అంచనాలు తయారు చేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S. No. | Name of Work | Est. Amt. in Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction of Community hall on VMC Vacant site at Sachivalayam No.18 Back side premises Sunnapu battilia Center in 5th Division. | 48.00 |

పైన తెలిపిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పైన తెలిపిన అంచనా వ్యయం రూ.48.00 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.

(Rc.EE3-112731/2023)

24/74- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న కృష్ణానది పరివాహక ప్రాంతములో Phase-2 నందు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారిచే నిర్మించిన రిటైనింగ్ వాల్ లోపలి వైపున పలు అభివృద్ధి పనులు జరిగుచునందున ఆ ప్రాంతము నందు కురిసిన వర్షపు నీరు మరియు ఇండ్ల వైపు నుంచి వచ్చు నీరు వెళ్ళుటకు గాను స్టార్మ్ వాటర్ డ్రైన్ ను నిర్మించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ అధికారి వారు ఆదేశించినారు.

సదరు ఎగ్జిక్యూటివ్ అధికారివారి ఆదేశముల ప్రకారము 17వ డివిజన్ లో గల 1st sluice gate నుండి 3rd sluice gate వరకు స్టార్మ్ వాటర్ డ్రైన్ ను నిర్మించుటకు దిగువన తెలిపిన పనికి అంచనాలు తయారు చేయటమైనది.

| S.No. | Division | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|---|
| 1 | 17 | Providing RCC Drain from 1st Sluice Gate to 3rd Sluice Gate in Ranigarithota in 17th division. | 43.75 |
| | | **Total** | **43.75** |

పై తెల్పిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకు అగు వ్యయము రూ.43.75 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.EE-III-112739/2023)

25/75- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న కృష్ణానది పరివాహక ప్రాంతములో Phase-2 నందు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారిచే నిర్మించిన రిటైనింగ్ వాల్ లోపలి వైపున పలు అభివృద్ధి పనులు జరిగుచున్నందున ఆ ప్రాంతము నందు కురిసిన వర్షపు నీరు మరియు ఇండ్ల వైపు నుంచి వచ్చు నీరు వెళ్ళుటకు గాను స్టార్మ్ వాటర్ డ్రైన్ ను నిర్మించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ అధికారి వారు ఆదేశించినారు.

సదరు ఎగ్జిక్యూటివ్ అధికారి వారి ఆదేశముల ప్రకారము 17వ డివిజన్ లో గల 3rd sluice gate నుండి Sector 8 D.P Station వరకు స్టార్మ్ వాటర్ డ్రైన్ ను నిర్మించుటకు దిగువన తెలిపిన పనికి అంచనాలు తయారు చేయటమైనది.

| S.No. | Division | Name of the work | Est. Amount Rs.in Lakhs |
|---|---|---|---|
| 1 | 16 | Providing RCC Drain from 3rd sluice gate to Sector 8 D.P Station in 16th division. | 47.37 |
| | | **Total** | **47.37** |

పై తెల్పిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకు అగు వ్యయము రూ.47.37 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.EE-III-112740/2023)

26/76- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా అమలు చేయబడుచున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకములు మరియు అభివృద్ధి కార్యక్రమముల గురించి, ప్రభుత్వము వారిచే చేపడుచున్న వివిధ అభివృద్ధి కార్యక్రమములు ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లను అనుసంధానము చేసుకొనుచూ, మీడియా ద్వారా ప్రజలకు సవివరముగా చేరవేయవలసిన ఆవశ్యకత ఉన్నందున, విజయవాడ నగరపాలక సంస్థ నందు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పోస్టు ఖాళీగా ఉన్నందున, ఆరు నెలలకు గాను కాంట్రాక్టు పద్దతిపై నెలకు Rs.40,000/-లు గౌరవ వేతనముపై పి.ఆర్.ఓ. గా పని చేయుటకుగాను, పత్రికా ప్రకటన ద్వారా ఆసక్తి గల అభ్యర్ధుల నుండి దరఖాస్తులు కోరడమైనది.

దరిమిలా 12 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనగా, అడిషనల్ కమీషనరు (జనరల్), ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మరియు డిప్యూటీ కమీషనరు (రెవిన్యూ) వారితో ఏర్పాటు చేయబడిన సెలెక్షన్ కమిటీ వారు అభ్యర్థుల ప్రతిభలను పరిగణనలోనికి తీసుకొనగా అందు శ్రీ తిరుమలరావు కోరుకోల వారు ప్రధమ స్థానములో అత్యధిక ప్రతిభను కనపరచియున్ననూ, వారు వ్యక్తిగత కారణముల వలన పి.ఆర్. ఓ. గా పని చేయుటకు వారి విముఖతను వ్రాత పూర్వకముగా ఆఫీసు వారికి తెలియచేసియున్నందున, తదుపరి స్థానములో ఉన్నటువంటి శ్రీమతి రజియా షబీనాను

ఆరు నెలలకు గాను కాంట్రాక్టు పద్దతిపై పి.ఆర్.ఓ. గా పని చేయుటకుగాను నెలకు Rs.40,000/-లు (అక్షరములా నలుబది వేల రూపాయలు మాత్రమే, అందు రూ.30,000/- జీతము నిమిత్తము, + రూ.10,000/- కన్వేయన్సు అలవెన్సు నిమిత్తము) గౌరవ వేతనము చెల్లించుటకు గాను వారి తదుపరి కాలపరిమితి వారి యొక్క పనితీరు ఆధారముగా పొడిగించుటకు గానూ ఆఫీసు వారు తీసుకొనిన చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా ప్రభుత్వము వారికి తెలియచేయుటకు గానూ, స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(C1-149354/09 E.No-115315)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 21-07-2023**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.21-07-2023 శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

## ది.21-07-2023న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/51 | ధృవీకరించడమైనది. |
| 2/52 | ఆమోదించడమైనది. |
| 3/53 | ఆమోదించడమైనది. |
| 4/54 | ఆమోదించడమైనది. |
| 5/55 | ఆమోదించడమైనది. |
| 6/56 | ఆమోదించడమైనది. |
| 7/57 | ర్యాటిఫై చేయడమైనది. |
| 8/58 | ఆమోదించడమైనది. |
| 9/59 | ఆమోదించడమైనది. |
| 10/60 | ఆమోదించడమైనది. |
| 11/61 | ఆమోదించడమైనది. |
| 12/62 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 13/63 | ఆమోదించడమైనది. |
| 14/64 | ఆమోదించడమైనది. |
| 15/65 | ఆమోదించడమైనది. |
| 16/66 | ఆమోదించడమైనది. |
| 17/67 | ఆమోదించడమైనది. |
| 18/68 | ర్యాటిఫై చేయడమైనది. |
| 19/69 | వాయిదా వేయడమైనది. |
| 20/70 | ఆమోదించడమైనది. |
| 21/71 | ఆమోదించడమైనది. |
| 22/72 | రికార్డు చేయడమైనది. |
| | **అదనపు అంశములు :** |
| 23/73 | ఆమోదించడమైనది. |
| 24/74 | ఆమోదించడమైనది. |
| 25/75 | ఆమోదించడమైనది. |
| 26/76 | ర్యాటిఫై చేయడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ఎజెండా లోని 22/172 వ అంశమునకు అనుబంధం:**

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.06.2023 నుండి 30.06.2023 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 1.6.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30.6.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 56,84,24,755 | 19,42,96,783 | 76,27,21,538 | 26,32,50,336 | 49,94,71,202 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 5,62,41,234 | 65,579 | 5,63,06,813 | 80,50,951 | 4,82,55,862 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 34,67,72,035 | 8,07,04,871 | 42,74,76,906 | 23,43,85,915 | 19,30,90,991 |
| 3 | అమృత్ పథకము | 0 | | 0 | | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 8,44,55,330 | | 8,44,55,330 | | 8,44,55,330 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 225,27,33,765 | | 225,27,33,765 | 18,90,81,470 | 206,36,52,295 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,45,703 | 0 | 4,45,703 | 0 | 4,45,703 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,48,274 | 0 | 4,48,274 | 0 | 4,48,274 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 2,14,367 | 0 | 2,14,367 | 0 | 2,14,367 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 6,81,020 | 0 | 6,81,020 | 0 | 6,81,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,07,49,775 | 0 | 1,07,49,775 | 0 | 1,07,49,775 |
| 6 | రే (RAY) | 1,13,91,370 | 0 | 1,13,91,370 | 0 | 1,13,91,370 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 11,00,04,390 | 0 | 11,00,04,390 | 29,57,188 | 10,70,47,202 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 45,93,370 | 0 | 45,93,370 | 0 | 45,93,370 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,32,890 | 0 | 2,32,890 | 0 | 2,32,890 |

2

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.06.2023 నుండి 30.06.2023 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. సెం. | వివరములు | 1.6.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30.6.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 16,73,655 | 0 | 16,73,655 | 0 | 16,73,655 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | వై.ఎస్.ఆర్. హౌసింగ్ | 0 | 0 | 0 | 0 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 0 | 0 | 0 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 31,46,000 | 1,50,00,000 | 1,81,46,000 | 0 | 1,81,46,000 |

| 1.06.2023 నుండి 30.06.2023 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 19,49,56,748 |
| 2 | ఇతర పన్నులు | 4,12,82,976 |
| 3 | వృత్తి పన్ను | 1,85,16,967 |
| 4 | ఇతరములు | 2,02,44,963 |
| | **మొత్తం** | **27,50,01,654** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 16,24,02,035 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 40,74,473 |
| 3 | జీత భత్యములు | 47,42,548 |
| 4 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 36,77,066 |
| 5 | ఇ పి ఎఫ్ చెల్లింపులు | 1,46,715 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 57,23,473 |
| 7 | లేబర్ సెస్ | 3,53,058 |
| 8 | సీవరేజ్ ఛార్జీలు | 5,37,475 |
| 9 | వాహనముల అద్దె చెల్లింపులు | 12,85,934 |
| 10 | ఎఫ్ ఎస్ డి | 12,45,300 |
| 11 | ఎన్ ఎ సి | 51,156 |
| 12 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,20,997 |
| 13 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 61,16,363 |
| 14 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 75,32,228 |
| 15 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,20,034 |
| 16 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 1,09,885 |
| 17 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 40,95,833 |
| 18 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 20,059 |
| 19 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,96,301 |
| 20 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 70,000 |
| 21 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,40,790 |
| 22 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) సెక్షన్ "సీ" బిల్లులు | 4,69,591 |
| 23 | ఆర్. ఎఫ్.ఓ "సీ" బిల్లులు | 40,500 |
| 24 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 14,85,328 |
| 25 | టెలిఫోన్ బిల్లులు | 3,224 |
| 26 | పోస్టల్ ఛార్జీలు | 9,000 |
| 27 | క్వాలిటీ కంట్రోల్ చార్జీలు | 11,97,158 |
| 28 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 2,64,99,035 |
| 29 | పెట్రోల్ కొనుగోలు | 21,28,730 |
| 30 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 11,73,963 |
| 31 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 5,00,000 |
| 32 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 15,20,964 |
| 33 | విద్యా వాలంటీర్ల వేతనములు | 11,35,920 |
| 34 | గౌరవ వేతనము | 4,35,200 |
| 35 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 2,33,90,000 |
| | **మొత్తం** | **26,32,50,336** |

(4)

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. లో June 2023 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| **వ.నెం.** | **వివరములు** | **మొత్తం (రూ. )** |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 18,49,71,283 |
| 2 | ఇ ఇ ఎస్ ఎల్ చెల్లింపులు | 3,94,48,359 |
| 3 | ప్రకటనల ఛార్జీలు | 99,66,273 |
| | **మొత్తము** | **23,43,85,915** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరి, 19/7/23
విజయవాడ నగరపాలక సంస్థ.

19/07/23 M3 19/07/23